
RNI NO. APTEL/2006/18110

నిజామాబాద్





కామారెడ్డి

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక


శుక్రవారం 30 -01-2026

## తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు ఆర్మూర్ బార్ లో ఏర్పాట్లు పూర్తి


ఆర్మూర్ జనవరి 29 (ప్రజాగళం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు ఆర్మూర్ బార్ లో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ లను ఎలక్షన్ ఆఫీసర్ లు గా బార్ కౌన్సిల్ నియామకం చేస్తూ ఈ యొక్క బాధ్యతను అప్పగించడమైనది. రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఎన్నికలలో ఓటు హక్కును న్యాయవాదులు ఉపయోగించుకోవాలని ఆర్మూరు బార్లో 110 మంది న్యాయవాదులు ఓటర్లుగా ఉన్నారని వీరందరు కచ్చితంగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా జరిగింది.

# పేదలకు సేవలందించడం అదృష్టంగా భావించాలి.

## వైద్యారోగ్య శాఖ సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, జనవరి 29 (ప్రజాగళం ప్రతినిధి): నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించే అవకాశం లభించడాన్ని అదృష్టంగా భావిస్తూ అంకిత భావంతో మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులకు, సిబ్బందికి హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ గురువారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, పీ.హెచ్.సీలు, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్వహణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయి నుండి మొదలుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరకు వివిధ దశల్లో చేపట్టాల్సిన పనులను అంకితభావంతో సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. పీ హెచ్ సి స్థాయిలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, తమ ఉద్యోగాన్ని దైవంతో సమానంగా భావించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తామని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించకపోయినా చర్యలు కఠినంగానే ఉంటాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరు సక్రమంగా లేకపోతే, అది ప్రజా జీవనంపై పెను ప్రభావం చూపుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సమిష్టిగా, సమన్వయంతో పని చేస్తూ సత్ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతి పి.హెచ్.సి, సబ్ సెంటర్లలో అన్ని రకాల ఔషధాలు, కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు, కార్పొరేటు హాస్పిటల్లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విధాలుగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మాతా శిశు మరణాలు జరగకుండా ముందు నుండే గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు నర్సింగ్ హోం లలో కూడా సాధారణ ప్రసవాలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆర్మూర్, భీంగల్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

ఆర్మూర్ (జనవరి 29):నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. నామపత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామపత్రాలు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో పలు లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, అనవసర తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రీపోలింగ్ కు అవకాశం కల్పిస్తే, సంబంధిత మున్సిపల్ కమిషనర్లను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలో నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. చివరి రోజైన శుక్రవారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నందున, ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. కాగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు, అన్ని పార్టీల వారు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించాలని అన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులుగా.నామినేషన్లు దాఖలు చేస్తున్న వారు, నిర్ణీత గడువు లోపు బీ.ఫారం సమర్పించాలని, లేని పక్షంలో వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ కమిషనర్లు ఉమా మహేశ్వర్, గంగాధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో మీడియా సెంటర్ ఏర్పాటు

-పేడ్ న్యూస్ను గుర్తించి రిజిస్టర్లో నమోదు చేయాలి



కామారెడ్డి :జనవరి 29 ( ప్రజాగళం): జిల్లాలో మీడియా సెంటర్ ను ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు మోహన్, అదనపు కలెక్టర్ విక్టర్ కామారెడ్డి జిల్లా ఐడీఓసీ భవనంలోని 21వ గది నంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎంసిఎంసీ మీడియా కేంద్రాన్ని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రోజువారీ వివిధ దినపత్రికలు,చానళ్లలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్ను గుర్తించి, వాటిని సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం మీడియా పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల,ఉర్దూ మైనారిటీ అధికారి మహ్మద్ అర్షద్ అలీ,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే గెలిపిస్తాయి.

## నాలుగవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిమ్మగడ్డ తరుణ్




నిజామాబాద్ సిటీ, జనవరి 29( ప్రజాగళం) : నాలుగవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిమ్మగడ్డ తరుణ్ గురువారం నామినేషన్ దాఖాలు చేశారు. ముందుగా మాధవ నగర్ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి భారీ ర్యాలీతో వినాయక్ నగర్ లోని నామినేషన్ సెంటర్ కు చేరుకున్నారు. అక్కడ నామినేషన్ వేసిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే తనను అఖండ మెజార్టీతో గెలిపించడానికి కారణం అవుతాయని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి సహకారంతో డివిజన్ అంతటా సుందరి కరించి అభివృద్ధి పరుస్తానని వెల్లడించారు. గతంలో తన తండ్రి మాధవ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా 20 సంవత్సరాల పాటు పని చేశారని అలాగే తన తల్లి ఉప సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పాటు పని చేశారని వారి ఆశీర్వాద బలంతో , కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల అండ దండలతో సులభంగా విజయం సాధిస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, రఘు, చలసాని శ్రీనివాసరావు, ముత్యాల వినోద్ కుమార్, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రతాప్ సింగ్, శిరీష, ప్రవళిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇటీవల ఎన్నికైన ఎడపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం రద్దు.

### ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన కమిటీ సభ్యులు.

ఎడపల్లి,జనవరి 28: (ప్రజాగళం): ఇటీవల ఏర్పాటు చేసిన ఎడపల్లి మండల ప్రెస్ క్లబ్ కమిటీ కార్యవర్గం రద్దయింది. గత సంవత్సరం 2025 సెప్టెంబర్ 3 వ తేదీన ఎన్నికైన ఎడపల్లి మండల ప్రెస్ క్లబ్ కమిటీని రద్దు చేస్తున్నట్లు బుధవారం కార్యవర్గ సభ్యులు సమావేశమై, ఏకగ్రీవంగా తీర్మాణం చేస్తూ ముకుమ్మడి రాజీనామాలు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ప్రస్తుత కమిటీ ఇకపై చెల్లుబాటు కాదని సభ్యులు స్పష్టంగా ప్రకటించారు. కమిటీ సభ్యులందరు కలిసి నిర్వహించిన సమావేశం లో ప్రస్తుత అధ్యక్షుడు కదం ప్రకాష్ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ,కమిటీ మొత్తాన్ని రద్దు చేయాలనే తీర్మాణాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. కమిటీ సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధ్యక్షుడు తీసుకునే ఏకపక్ష నిర్ణయాలు,పారదర్శకత లోపించడమే ఈ పరిణామాలకు ప్రధాన కారణమని సభ్యులు వెల్లడించారు. రద్దు చేసిన కమిటీతో ఇకపై ఎడపల్లి మండల ప్రెస్క్లబ్ సభ్యులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఐక్యత,ప్రజా స్వామ్య విలువలు,పారదర్శక విధానాలకు అనుగుణం గా అధ్యక్షుల ప్రవర్తన లేదని ఆరోపించారు. ప్రెస్ క్లబ్ రద్దు కావడంతో ఎడపల్లి మండల మీడియా వర్గాలతో పాటు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి



నిజామాబాద్ సిటీ జనవరి 29 (ప్రజా గళం): నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల సంగ్రామంలో భాగంగా వినాయక నగర్లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్ధన్ నాలుగవ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉట్ల శంకర్ తో నామినేషన్ సెట్ ను దాఖలు చేయించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. రూరల్ నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, ఐదు డివిజన్లలో బలమైన అభ్యర్థులను బరిలో దించామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల వైఫల్యాలే తమ విజయానికి కారణం అవుతాయని వెల్లడించారు. ముందుగా నాలుగవ డివిజన్లోని మహాలక్ష్మి ఆలయంలో పూజలు చేసి ర్యాలీగా నామినేషన్ సెంటర్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మాజీ జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారావు, మల్లెపూల నరసింహ చారి, రమేష్ కులకర్ణి, గొడుగు మల్లేష్, హైమద్ ఖాన్, భీమాశంకర్, సాయన్న, మహిళలు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎఆర్పీ క్యాంప్ శివారులో డి-46 కెనాల్లో గుర్తు తెలియని బాలిక మృతదేహం లభ్యం.





ఎడపల్లి,జనవరి 29:(ప్రజా గళం) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్పి క్యాంప్ గ్రామ శివారులోని అంబం(వై) గ్రామానికి వెళ్ళు రోడ్డు పక్కన పెద్దమ్మ తల్లి ఆలయం వద్దగల డి-46 కెనాల్లో గురువారం గుర్తు తెలియని బాలిక మృతదేహం లభ్యమైంది. బాలిక మృతదేహం కాలువలో లభ్యం కావడం తో స్థానిక ప్రజల్లో తీవ్ర కలకలం రేపింది. కెనాల్ నీటిలో కొట్టుకొని వస్తున్న బాలిక మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై,మృతదే హాన్ని బయ టకు తీసి ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించా రు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘ టన స్థలానికి చేరుకుని బాలిక మృతదే హాన్ని పరిశీలించారు. మృతి చెందిన బాలిక వయస్సు సుమారు 10 సంవత్సరాల లోపే ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటివరకు బాలికకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. కెనాల్ లో కొట్టుకొచ్చిన బాలికమృతదేహాన్ని బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలికకు సంబందించి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.. బాలికకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే ఎడపల్లి పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సూచించారు. ఎడపల్లి పోలీ స్ స్టేషన్ ఫోన్. 8712659873 నెంబర్ కు ఫోన్ చేసి బాలిక పూర్తి వివరాలు తెలుపాలని పోలీసులుకోరారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
30-01-2026

# సీఎం కప్  మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ ధర్మతేజ..



బాన్సువాడ, జనవరి 28, ప్రజాగళం. : బీర్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ధర్మ తేజ సీఎం కప్  మండల స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులతో  కరచలనం చేసి పరిచయంచేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలలో అవసరమని, క్రీడలలో గెలుపు,ఓటములు సహజమని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి మండల స్థాయి నుండి రాష్ట్ర,దేశ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిధి, సర్పంచ్ ధర్మతేజ, ఇంచార్జ్ ఎంఈఓ వెంకన్న, ఎంపీవో మహబూబ్, ఈవో గంగాధర్, శివకుమార్ యాదవ్, గాండ్ల సంతోష్, కూర్రి కృష్ణ, చామకూర రాజు, బాల రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక జీవో కావాలి.


## - సంగీత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.

## - లేదంటే భారీ ఆందోళనలు.- తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు.



బాన్సువాడ, జనవరి29, ప్రజాగళం.: బోర్లం గురుకులం లో మృతి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని సంగీతకు న్యాయం చేయాలని, గురుకులాల్లో ఇలాంటి విషాద సంఘటనలు మళ్లీ జరగకుండా తక్షణ చర్య లు తీసుకో వాలని తల్లిదండ్రు ల సంఘాలు,విద్యార్థి సంఘా ల నాయకులు డిమాండ్ చేశా రు.బాన్సువాడ మండలం లోని బోర్లం గ్రామ పరిధిలో గల బసవేశ్వర మందిరంలో తల్లిదండ్రులసంఘాలు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సంగీతకు సంతాపంతెలిపారు. ఈ సమావేశంలో గురుకులాల తల్లిదండ్రుల కమిటీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్, తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాథోడ్ మాట్లాడుతూ. గురుకులాల్లో విద్యార్థుల భద్రత కోసం ప్రత్యే క జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిగురుకులంలోతల్లిదండ్రుల కమిటీ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులకు వసతి గృహాలు,పాఠశాలలను పర్య వేక్షించే హక్కు కల్పించాలని కోరారు.విద్యార్థిని సంగీత కుటుంబానికి న్యాయం జరిగే లా చర్యలు తీసుకోవాలని, ప్రిన్సిపాల్ సునీత ఇంటిని ముట్టడిస్తామని, సంగీత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారుకార్యక్రమంలో ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షు లు ఎన్. బాల్ రాజ్,తల్లిదండ్రుల కమిటీ సభ్యులు నిరడీ లక్ష్మణ్, కె. సాయి కుమార్, సాయిలు, కిష్టాపూర్ శ్రీను, చించెల్లి శ్రీను, భూషణ్ బోర్లం, ఇ. సాయిలు, మహిళా అధ్యక్షురాలు సుధ, లక్ష్మి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగింపు.





బాన్సువాడ జనవరి 29, ప్రజాగళం.: బాన్సువాడ మున్సిపాలిటీలో కౌన్సిలర్ స్థానాల కోసం నామి నేషన్ల ప్రక్రియ గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. 14వ వార్డు నుంచి నార్ల వసంత, మూడో వార్డు నుంచి గాజుల రాజేశ్వర్, 12వ వార్డు నుంచి కిరణ్ ఇలా పలువురు  తమనామి నేషన్లను సమర్పించారు. నామినేషన్ దాఖలుతో మున్సిపల్ ఎన్ని కల వేడి మరింత పెరిగింది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్న అభ్య ర్థులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో పార్టీ నుంచి బీ-ఫారం పొందుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్ఠానం మద్దతుతో బరిలోకి దిగుతామని అభ్యర్థు లు పేర్కొంటున్నారు.మరిన్ని నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉండటంతో  బాన్సువాడ  మున్సిపాలిటీలో రాజ కీయ వాతావరణం ఉత్కం ఠభరితంగా మారింది.

# కల్వకుంట్ల కవితకు అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ మద్దతు,తెలంగాణ జాగృతితో కలిసి పనిచేస్తాం.

## ఏ.ఐ. ఎఫ్.బి ఉమ్మడి నిజమాబాద్ జిల్లా అధ్యక్షుడు బైరా పూర్ రవీందర్ గౌడ్ వెల్లడి.

బోధన్ ప్రతినిధి,జనవరి 28:(ప్రజా గళం): తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల లో (ఏ.ఐ.ఎఫ్.బి) ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నిజామాబాద్ మాజీ ఎంపి,మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత(సింహం గుర్తు)కు మద్దతు తెలుపుతున్నట్లు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో స్థాపించి న తెలంగాణ జాగృతితో కలిసి పని చేయాలని నేడు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అయన తెలిపారు. ఈ నిర్ణయం భవిష్యత్తులో కూడ ఇలానే కొనసాగుతుం దని అయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో (ఏ.ఐ.ఎ స్.బి) ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ స్టూడెంట్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ బరిలో అనురాధ : సూరిబాబు.



బాన్సువాడ, జనవరి 29,ప్రజాగళం.: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధి లోని ఏడవ వార్డు నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున సూరి బాబు--అనురాధ గురువారం కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.పట్టణంలోని మున్సివల్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి వారు తమ నామినేషన్ పత్రాలను సమర్పించా రు.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజర య్యారు. నామినేషన్ దాఖలు అనంతరం సూరిబాబు--అనురాధ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తమకు గెలుపును తీసుకువస్తాయని ధీమా వ్యక్తం చేశారు.పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీ రు,పారిశుధ్యం, రహదారుల నిర్మా ణం, వీధి దీపాల ఏర్పాటు వంటి అనేక పనులు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కుని పరిష్కరించే విధంగా పని చేస్తా మని,ఏడవ వార్డును ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చా రు.ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తామన్నారు.

# జాన్కంపేట్ శ్రీలక్ష్మినరసింహుని క్షేత్రంలో వైభవంగా కొనసాగుతున్న జాతర బ్రహ్మోత్సవాలు, తరలివస్తున్న భక్తులు.



ఎడపల్లి,జనవరి 29: (ప్రజా గళం): నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో అంగరంగ వైభవంగా స్వామివారి జాతర బ్రహ్మోత్స వాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 26న జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమ య్యాయి. నాలుగు రోజుల నుండి స్వామి వారి ఉత్సవాలు ఆలయంలో భక్తి శ్రద్దల తో వేదపండితుల మంత్రోచ్ఛ రణాలతో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. గురు వారం ఆలయంలో స్థపన ము,పుణ్య వాచనము, మాతృక పూజ,రక్షాబంధనం, అంకురార్పణం, మృచ్ఛశీ గ్రహణం, హారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మన తెలంగాణ రాష్ట్రం నుంచి భక్తులు జాన్కంపేట్ శ్రీలక్ష్మీనరసింహుని దేవస్థానం కు తరలివస్తున్నారు.అత్యంత మహిమగల శ్రీలక్ష్మి నరసిం హాస్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి చేరుకుంటున్నారు.దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వ ర్యంలో జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతం గా కొనసాగుతున్నాయి.దక్షిణ భారత దేశంలోనే ఏకైక కోనేరుగా చెప్పబడుతున్న పవిత్ర అష్టముఖి(పుష్కరి ణి)కోనేరు ఇక్కడ స్వామివారి క్షేత్రంలో వెలసి వుండ టం భక్తులకు ఎంతో మోక్షదాయకము. శ్రీలక్ష్మీనరసింహా స్వామిని కొలిచిన వారికి కొంగు బంగారం అవుతుందని భక్తులు చెబుతున్నారు.

# బట్టాపూర్ గ్రామ పంచాయతీ ను సందర్శించి న ఎంపీవో శివచరణ్




ఏర్గట్ల, జనవరి 29: (ప్రజా గళం): నిజామాబాదు జిల్లా ఎర్గట్ల మండలం బట్టా పూర్ గ్రామ పంచాయతీని ఎంపీవో శివచరణ్ గురువారం సందర్శించారు. గ్రామం లో కావాల్సిన, నిధులు, పలు అభివృద్ధి పనుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా స్థానిక  సర్పంచ్ ప్రవీణ్ యాదవ్, ఉపసర్పంచ్ మూడ్ దయానంద్ మాట్లాడుతూ.. ఇటీవల  నిజామాబాద్ జిల్లా లోని కలెక్టర్ లో ప్రజావాణి కార్యక్రమంలో తమ గ్రామం లో ఉన్నా నీటి సమస్య నివారణ కై 60 నుండి 80వేల లీటర్ల పెద్ద వాటర్ ట్యాంక్ మంజూరి గురించి, సిసి డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం,ఇందిరమ్మ ఇండ్ల ల్లోని హై టెన్షన్ విధ్యుత్ తీగల తొలగింపు తో పాటు  గ్రామంలో మహిళలకు, వృద్ధులకు  నూతన పెన్షన్ లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి తో పాటు పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు గురించి వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. దీనితో పై అధికారుల ఆదేశాల మేరకు ఎంపీవో  వచ్చి వివరాలు తెలుసుకున్నారనీ సర్పంచ్, ఉపసర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, కారోబార్ కొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు

# బోధన్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మొదటి రోజు "0"రెండో రోజు 72 నామినేషన్ లు దాఖలాలు.

బోధన్ ప్రతినిధి,జనవరి 29:  (ప్రజా గళం) బోధన్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పలు పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు పోటాపోటిగా గురువారం రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు దాఖలు చేశారు.మొదటి బుధవారం అభ్యర్థులు నామినేషన్ లు ఎవరు వేయకపోవడంతో నామినేషన్ "0"వచ్చాయి, రెండవ రోజైన గురువారం నాయకులు నామినేషన్ కేంద్రాలకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికా రులకు పోటాపోటీగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.బోధన్ పట్టణంలోని 38 వార్డులలో ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభ మైంది.రెండో రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 72 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు చెప్పారు.ఆప్- 1, బీజేపీ-12, కాంగ్రెస్-30, ఎమ్ఐఎమ్-9,బీఆర్ఎస్- 20 నామినేషన్ పత్రాలు వచ్చినట్లు పేర్కొన్నారు. మొదటి రోజు నామినేషన్లు రాలేదన్నారు.











